క్లుప్తంగా

ప్రపంచానికే ఆధారం భగవద్గీత



శివరాం గురూజీని సన్మానిస్తున్న దృశ్యం

గార: భగవద్గీత ప్రపంచానికి ఆధారమని ఢిల్లీ బృందావనానికి చెందిన శివరాం గురూజీ అన్నారు. రామచంద్రాపురంలోని బృందావనాన్ని మంగళవారం సందర్శించారు. శ్రీకృష్ణ తత్వాన్ని, భగవద్గీతలోని ముఖ్యమైన విషయాలను తెలియజేశారు. అనంతరం గురూజీని సన్మానించారు. కార్యక్రమంలో రమణ, విజ్ఞాష్, చౌదరి శ్రీనివాస్, సింహాద్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శంకరరావు

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల జంక్షన్ వద్ద వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జరుగుళ్ల శంకరరావు తన తల్లిదండ్రులు రాములమ్మ కృష్ణమూర్తి, అన్నయ్య భాస్కరరావు జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రాన్ని బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సేవలకు సత్కారం



వైకుంఠం దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: శ్రీవాసవీ వైశ్య అన్నదాన సత్రం వ్యవస్థాపకులు వడ్డి వైకుంఠంను అరసవల్లి కళింగ వైశ్య సంఘం, గ్రామపెద్దలు మంగళవారం ఘనంగా సత్కరించారు. అరసవల్లి ఆసిరితల్లి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ 45 ఏళ్లుగా వైకుంఠం చేస్తున్న సేవలను కొనియాడారు.

రాగోలులో చలివేంద్రం



రాగోలులో చలివేంద్రాన్ని ప్రారంభించిన దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని రాగోలు మెయిన్ రోడ్డులో అయ్యప్ప ఆలయ నిర్మాణ సేవాసంఘం అధ్యక్షుడు గుండ భాస్కరరావు నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్టి జనార్దన్‌రావు మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాగోలు సర్పంచ్ గేదెల చెంగల్వరావు, మాజీ సర్పంచ్ యజ్జల గురుమూర్తి, ట్రస్టు సభ్యులు ప్రసాదరావు, రమణబాబు, మాధవరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ఆహ్వానం

రణస్థలం: మండలంలోని సీహెచ్ కొవ్వాడ(ఎస్-టీ) అంగన్‌వాడీ కార్యకర్త, దేవునిపాలవలస(బీసీ-బీ), పతివాడపాలెం-1 (బీసీ-బి), యామలవారీ కాలనీ(బీసీ-డీ) సెంటర్‌లో అంగన్‌వాడీ సహాయకులు, భావరాజుపాలెం (ఎస్-సీ) మినీ అంగన్‌వాడీ కార్యకర్త, లావేరు మండలం భరణికాం(ఎస్.సీ), గురుగుబిల్లి(బీసీ-డీ) గ్రామాల్లో కార్యకర్తలు, బెజ్జిపురం-1(ఎస్-సీ), పెద్దలింగాలవలస(బీసీ-ఎ), చిన్న రొంపివలస(ఎస్-టీ), బట్టుపాలెం(ఎస్-సీ) గ్రామాల్లో సహాయకులపోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్ రణస్థలం పీఓ సీహెచ్ ఝాన్సీ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఐసీడీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

డి.మత్స్యలేశంలో పారిశుద్ధ్య పనులు

ఎచ్చెర్ల క్యాంపస్: డి.మత్స్యలేశం పంచాయతీలో మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. రోడ్డు పక్క చెత్త తొలగించి, వీధులు, కాల్వలు శుభ్రం చేశారు. సర్పంచ్ ఈక్షిత పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించారు.

కొనసాగుతున్న ఉత్సవాలు

ఎచ్చెర్ల క్యాంపస్: కొయ్యాంలో గ్రామ దేవత ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేస్తూ ఉత్సాహంగా పండగ చేసుకుంటున్నారు. కొయ్యాం పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలు ఈ పండగలో పాలు పంచుకుంటున్నాయి. మంగళవారం పొట్నూరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామపురవీధిలో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలోని ఉమాజఠలేశ్వరస్వామి ఆలయంలో సుబ్రమణ్యస్వామి స్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి



శ్రీకాకుళం రూరల్: సానివాడలో ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్న నాయకులు



గార: రామచంద్రపురంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రఘురామ్, నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

పార్టీలకు అతీతంగా పథకాలు

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- జగనన్నే మా భవిష్యత్తుకు విశేష స్పందన

లావేరు: వైఎస్సార్ సీపీ పాలనలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం బుడతవలసలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఇళ్లకు, మొబైల్ ఫోన్లకు స్టిక్కర్లు అతికించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, సర్పంచ్ రౌతు సురేంద్ర, మాజీ ఎంపీటీసీ రౌతు పెంటన్నాయుడు, మాజీ సర్పంచ్ రౌతు వెంకటనారాయణ, సచివాలయాల కన్వీనర్లు రేవళ్ల సుజాత, రౌతు చిరంజీవి, కరిమజ్జి ప్రతాప్, నాయకులు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



లావేరు: బుడతవలసలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: వల్లభరావుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న సాయికుమార్



జి.సిగడాం: ఎస్‌పీఆర్‌పురంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



జి.సిగడాం: రౌతుపేటలో ఇంటి యజమానికి పథకాలు వివరిస్తున్న గృహ సారథులు, వలంటీర్లు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): హడ్కోకాలనీలో పథకాలు వివరిస్తున్న ఆలుగుబెల్లి నాగభూషణరావు, ఆబోతుల రామ్మోహన్



లావేరు: బొంతుపేటలో పథకాలు వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు

కోట్లాది కుటుంబాల్లో సంక్షేమ వెలుగులు



మెట్టవలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో కోట్లాది కుటుంబాల్లో సంక్షేమ వెలుగులు వెదజల్లుతున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మెట్టవలస సచివాయలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, వైఎస్సార్ సీపీ మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, పల్లేడ సన్యాసిరావు, జేసీఎ కన్వీనర్ డోల వెంకటరమణ, నాయకులు డకర కృష్ణ, రామకృష్ణ, సురేష్, సన్యాసినాయుడు, పిల్లల శివకుమార్, సర్పంచ్ కంది రమాదేవి, బుడారి లక్ష్మణరావు, బత్తుల వెంకటకృష్ణారావు, చిత్తిరి మోహన్, తొత్తడి రామారావు, బాలి అప్పలసూరి, పూజారి రాం మోహన్, ఎంఈఓ అరసాడ రవి, ఏఓ యర్రా శారద, ఏఈఈలు కె.తిరుపతిరావు, భాగ్యలక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌బాబు నా పెద్దకొడుకు..



పింఛను, ఇల్లు స్థలం తదితర పథకాలతో ఆదుకుంటున్న జగన్‌బాబు పెద్ద కొడుకుతో సమానం. వైఎస్సార్ సీపీ పాలన బాగుంది. మళ్లీ జగన్‌బాబే అధికారంలోకి రావాలి.

– లాభాన కాంతమ్మ, మెట్టవలస

చిత్రలేఖనంలో గురుకుల విద్యార్థుల ప్రతిభ



ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో చిత్రలేఖనంలో ప్రతిభ చూపిన విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: దుప్పలవలస డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాల/జూనియర్ కళాశాల విద్యార్థులు చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచారు. విజయవాడకు చెందిన డ్రీమ్ యంగ్ చిల్డ్రన్స్ ఆర్ట్ ఆకాడమీ, ఫైన్ ఆర్ట్స్ ఫౌండేషన్ ట్రస్ట్ గత నెల 23న నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పాఠశాల నుంచి 121 మంది విద్యార్థులు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఆల్ ఇండియా చిత్రకళా అవార్డును 9వ తరగతి విద్యార్థి టీఎంపీ సాయికిరణ్ సాధించారు. 11 మంది విద్యార్థులు బంగారు పతకాలు, 15 మంది రజత పతకాలు సాధించారు. డ్రాయింగ్ టీచర్ జి.దుర్గారావుకు బెస్ట్ ఆర్ట్ స్కూల్ అవార్డు, బెస్ట్ ఆర్ట్స్ స్కూల్ అవార్డులకు ఎంపికయ్యారు. వీరిని మంగళవారం ప్రిన్సిపాల్ దువ్వాడ దేవేంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ప్రేమారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పల్లెల్లో అల్లర్లు సృష్టిస్తే చర్యలు

జి.సిగడాం: గ్రామాల్లో శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ పప్పల వేణు గోపాలరావు అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో శాంతిభద్రతలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను గ్రామపెద్దల సమక్షంలోనే పరిష్కారం చేసుకోవాలన్నారు. ప్రతి తగాదాలకు కోర్టుకు వెళ్లి సమయం వృథా చేసుకోవద్దన్నారు. ఎస్‌ఐ సామంతుల రామారావు మాట్లాడుతూ సోషల్ మీడియాలో అసత్య కథనాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ రామకృష్ణ, డీటీ ఎన్.నిర్మల, ఆర్‌ఐ రామచంద్రరావు, వీఆర్‌ఓ భూపతి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పనులు వేగవంతం చేయాలి



అదపాకలో కల్వర్టు పనులు పరిశీలిస్తున్న ఎస్‌ఈ మూర్తి

లావేరు: మండలంలోని అదపాక వద్ద కల్వర్టు పనులు వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ ఎస్‌ఈ వీఎస్ఎన్ మూర్తి అన్నారు. రూ.20 లక్షలతో చేపడుతున్న ఈ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు కార్యక్రమం పూర్తయిన సచివాలయాలకు ప్రభుత్వం పలు పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తోందన్నారు. లావేరు మండలానికి రూ.6.40 కోట్లతో 30 పనులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో డీఈ సీతం నాయుడు, ఏఈ లింగాల అప్పన్న, మాజీ సర్పంచ్ గొర్లె అప్పలనాయుడు పాల్గొన్నారు.

మెనూ విధిగా పాటించాలి

ఎచ్చెర్ల క్యాంపస్: జగనన్న గోరుముద్ద మెనూ విధిగా పాటించాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. చిలకపాలెంలో ప్రాథమిక పాఠశాలను మంగళవారం పరిశీలించారు. మెనూ ప్రకారం రాగి మాల్ట్‌ను విద్యార్థులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, బెండు రామారావు, డొంక వెంకటరమణ పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరసన



తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

జి.సిగడాం: రెవెన్యూ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి నల్ల బ్యాడ్జీలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. సీపీఎస్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. నిరసన కార్యక్రమంలో తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, డీటీ నిర్మల, ఆర్‌ఐ రామచంద్రరావు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి



అరబిందో ప్రతినిధి రాజుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అర్హత కలిగిన నిరుద్యోగులకు స్థానిక పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. పైడిభీమవరం పారిశ్రామికవాడలో అరబిందో ఫార్మా పరిశ్రమ ప్రతినిధులతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించాలని స్థానిక నిరుద్యోగులు కోరుతున్నారని చెప్పారు. సీఎం జగన్ పేర్కొన్నట్లు కొత్తగా కడుతున్న పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోకాలు స్థానికులకు ఇవ్వాల్సి ఉన్నా, పరిశ్రమ స్పందించడం లేదన్నారు. మే నాటికి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. సమావేశంలో అరబిందో సీనియర్ ప్రెసిడెంట్ హెచ్‌ఆర్ యూఎస్‌బీ రాజు, జెడ్పీటీసీ టొంపల సీతారాం, నాయకులు లంకలపల్లి ప్రసాద్, నక్కా ప్రసాద్, అకల శ్రీనివాసరావు, మునకాల దుర్గారావు, లంకలపల్లి గోపి, బాలిశెట్టి శంకరరావు, కొణతాల లక్ష్మణరెడ్డి, మండల రవి, మీసాల పండు, పైడి నాగరాజు, అల్లంపల్లి సతీష్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు పూలే

సమాజంలో శ్రమజీవుల అభివృద్ధికి ఉద్యమించిన మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శ్రీకాకుళం నగరంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిమ్మ రాజశేఖర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ని ధనుంజయరావు, పడపాన సుగుణారెడ్డి, రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు సిరాజుద్దీన్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గంగు శారద, గాయత్రి, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

-శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)



అరసవల్లి: విద్యుత్ కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎస్‌ఈ దైవప్రసాద్



శ్రీకాకుళం అర్బన్: పూలే చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న ఆర్టీసీ జిల్లా పర్సనల్ ఆఫీసర్ కృష్ణవేణి, అధికారులు



శ్రీకాకుళం న్యూకాలనీ: పూలే విగ్రహం వద్ద నినదిస్తున్న బీజేపీ నాయకులు



రణస్థలం: పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న సాయికుమార్, అధికారులు



ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న డైరెక్టర్ జగదీశ్వరరావు, అధికారులు



శ్రీకాకుళం పాతబస్టాండ్: పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు తదితరులు



లావేరు: బెజ్జిపురంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



జి.సిగడాం: పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు



శ్రీకాకుళం న్యూకాలనీ: పూలే చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరాములు

నవధాన్యాల సాగుకు ముందుకురావాలి

ఎచ్చెర్ల క్యాంపస్: రైతులు నవధాన్యాల సాగుకు ముందుకురావాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అరుణ అన్నారు. కొంగరాంలో నవధాన్యాల సాగు ప్రాధాన్యతపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. పండ్ల తోటల్లో సైతం నవధాన్యాలు సాగు చేయటం వల్ల భూసారం పెరుగుతుందని చెప్పారు. అపరాలు, చిరుధాన్యాలు, పచ్చిరొట్ట విత్తనాలు, కూరగాయలు, నూనె గింజలు వంటి విత్తనాల సాగు వల్ల భూమిలో సేంద్రియ కర్బనం వృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పోలీస్, హేమలత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

లావేరు: మండలంలోని బుడతవలస సచివాలయం కన్వీనర్ రౌతు చిరంజీవి తల్లి ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం సచివాలయం కన్వీనర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ రౌతు సురేంద్ర, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ రౌతు పెంటన్నాయుడు, నాయకులు రౌతు సతీష్, రేవళ్ల నాగరాజు, కరిమజ్జి ప్రతాప్, కంది సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడి మృతికి సంతాపం

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) అధ్యాపకుడు విజయ్‌భాస్కర్ ఈ నెల 7న మృతి చెందారు. వర్సిటీలో మంగళవారం డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు, అధికారులు సంతాపం తెలియజేశారు. ఆయన సేవలు కొనియాడారు.